## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:283 | శుక్రవారం మే 15, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## మూడో దశ ఎస్ఐఆర్..
## ఏపీ, తెలంగాణలో ఎప్పుడంటే..?




మిగతాది 2లో

## ఎన్నికల అనంతరం హింసపై విచారణ..

### నల్లకోటులో హైకోర్టుకు మమత



మిగతాది 2లో

## మెట్రోలో ప్రయాణించిన ఉబర్ సీఈఓ..

### అద్భుతం అంటూ ప్రశంసలు




మిగతాది 2లో

ఉబర్ సీఈఓ దారా ఖోస్రోషాహి ఇటీవల భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో ప్రయాణం అద్భుతంగా ఉందంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ అవుతోంది.

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

- తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
- మహిళా శక్తికి ప్రాధాన్యం ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి
- వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు
- హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు



"మహిళా శక్తికి గుర్తింపు ఇవ్వడం అన్ని రంగాల్లో ఎంతో అవసరం. మా ప్రభుత్వం లక్ష్యం అదే."




దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజూ) మహిళా సాధికారతలో కీలక ముందడుగు వేసింది. ఇప్పటివరకు పురుషులే నిర్వహించిన భారీ డంపర్ నిర్వాహణ బాధ్యతలను మహిళలకు అప్పగిస్తూ చరిత్ర సృష్టించింది.

### మహిళా శక్తికి గుర్తింపు

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు సింగరేణి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా కార్మికుల నైపుణ్యాన్ని గుర్తిస్తూ వారికి భారీ వాహనాల నిర్వహణలో అవకాశాలు కల్పిస్తోంది.



### సురక్షితంగా.. సమర్థంగా..

మహిళా డంపర్ ఆపరేటర్లకు అత్యాధునిక భద్రతా పరిజ్ఞానం, ప్రత్యేక మార్గదర్శకాలు అందించబడ్డాయి.

### మహిళలకు విస్తృత అవకాశాలు

- భారీ డంపర్ నిర్వహణలో మహిళలకు శిక్షణ
- క్లిష్టతర, సాంకేతిక బాధ్యతల నిర్వహణకు అవకాశం
- మహిళా కార్మికుల భాగస్వామ్యంతో సంస్థలో వైవిధ్యం
- ఆధునిక శిక్షణ, సురక్షిత వాతావరణంలో మహిళలకు మెరుగైన అవకాశాలు

### 13 మంది మహిళా ఉద్యోగులు శిక్షణ పూర్తి

సింగరేణి నిర్వహించిన హెవీ మోటార్ వెహికిల్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు భారీ డంపర్లను నడపడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



మిగతాది 2లో

"సింగరేణిలో మహిళల భాగస్వామ్యం పెరగడం మా సంస్థకు గర్వకారణం. వారి నైపుణ్యం, కృషి సంస్థ విజయానికి మరింత బలం ఇస్తుంది" అని సింగరేణి యాజమాన్యం పేర్కొంది.

మహిళా శక్తి.. సింగరేణి భవిష్యత్తు | సమానత్వం • సాధికారత • అభివృద్ధి | సింగరేణి.. దేశానికి శక్తి



## చదువుతోనే సమాజంలో మార్పు: మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి పట్టణం: చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని, ప్రతి ఇల్లు ఓ గ్రంథాలయం కావాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంపై నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్, కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి ప్రారంభించారు. సాంస్కృతిక శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పుస్తక కేంద్రం ఏర్పాటు చేసి రూ.10 లక్షల విలువైన పుస్తకాలు కొనుగోలు చేస్తానని మంత్రి జూపల్లి తెలిపారు.

## తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్ల విరాళం



2లో..

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

### కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు

మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు.

2లో..



## చివరిగింజ వరకు కొంటాం

### రూతులకు మంత్రి ఉత్తమ్ హామీ
### పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన



2లో..

## వాహనశ్రేణి కుదించుకోవాలని

### మంత్రి లోకేశ్ నిర్ణయం



- వాహనశ్రేణి కుదించుకోవాలని మంత్రి లోకేశ్ నిర్ణయం
- కాన్వాయ్‌ను సగానికి తగ్గించాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలు
- ఇకపై లోకేశ్ కాన్వాయ్ రెండు వాహనాలకే పరిమితం
- జడ్ కేటగిరి భద్రత ఉన్నప్పటికీ సరళతకు ప్రాధాన్యం
- సీఎం క్యాంపు కార్యాలయంలో అల్పాహార విందుకు మంత్రుల హాజరు
- పలువురు మంత్రులు ఒక్కో వాహనంలోనే కార్యక్రమానికి చేరిక

2లో..

## తీవ్ర విషాదం..



## పెళ్లిదండలతోనే నవ వధువు మృతి..

పెళ్లి సందడితో కళకళలాడిన ఆ కుటుంబాల్లో ఒక్కసారిగా తీవ్ర విషాదం నెలకొంది.



2లో..

## దిశా కమిటీలో పొట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్యకు స్థానం.

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 14.

ఐదుగురు సభ్యులతో కూడిన దిశా కమిటీలో పినపాక మండలం నుంచి పొట్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మద్దెల సమ్మయ్య నామినేట్ అయ్యారు. ఈ సందర్భంగా పినపాక మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తనకు దిశా కమిటీలో అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ ప్రజల సమస్యలను కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదివాసీ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తానన్నారు. వివిధ శాఖల పనితీరుపై పర్యవేక్షణ వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని అన్నారు.మద్దెల సమ్మయ్యకు దిశా కమిటీలో స్థానం రావడంతో పొట్లపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని మద్దెల సమ్మయ్య తెలిపారు.

## ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 14, 2026 : మంచిర్యాల





జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు అన్నారు. గురువారం జిల్లాలోని కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదాములుగా మార్చిన జైపూర్ మండలం రామారావుపేటలో గల సుముఖ డిఫాల్టర్ రైస్ మిల్లు, హాజీపూర్ మండలం నర్సింగాపూర్ లో గల రాజరాజేశ్వరి డిఫాల్టర్ రైస్ మిల్లులను కార్మిక శాఖ సహాయ కమిషనర్ క్రాంతి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరి ధాన్యం దిగుమతి త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండా వరి కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని ఉత్తమ విద్య : ఎంఈఓ నాగయ్య.

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 14.






పినపాక మండలంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుంచి 17 వరకు విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని ఎంఈఓ నాగయ్య తెలిపారు.

ఇందులో భాగంగా గురువారం పినపాక మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు -- తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో బోధన, రెండు జతల యూనిఫామ్‌లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, కంప్యూటర్ విద్య, యోగ, కరాటే శిక్షణ, బాలికలకు సైకిళ్లు, మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.అలాగే వారంలో మూడు రోజులు గుడ్డు, మూడు రోజులు రాగి జావా అందిస్తున్నారని, ఈ విద్యా సంవత్సరంనుంచి 11 వస్తువులతో కూడిన కిట్‌ను కూడా విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా అనుభవం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా ఒత్తిడి లేని విద్యను బోధిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కొమరం నాగయ్య, ప్రధానోపాధ్యాయులు కె. రమణ, కె. విజయలక్ష్మి, టి. మాధవరావు, గ్రామ సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్ల విరాళం

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టులకు భారీ విరాళం అందింది. రిలయన్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ గురువారం దేవస్థానానికి సంబంధించిన శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ. 1.51 కోట్ల విరాళం అందజేశారు. ఈ మేరకు ఆయన శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణకు విరాళం డీడీని అందజేశారు.

# చివరిగింజ వరకు కొంటాం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

మొదటిపేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.

పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

**తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు**

**మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి**

**వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు**

**హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు**

మొదటిపేజీ తరువాయి

మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. ిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు.

## మూడో దశ ఎస్ఐఆర్.. ఏపీ, తెలంగాణలో ఎప్పుడంటే..?

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: మూడో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియ నిర్వహించనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, ఝార్ఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, సిక్కిం, ఉత్తరాఖండ్, త్రిపుర ఉన్నాయి. ఈ దశలో 3.94 లక్షల మందికిపైగా బూత్ స్థాయి అధికారులు.. 36.73 కోట్ల మంది ఓటర్ల వద్దకు వెళ్లనున్నారు. డిసెంబర్ 23న త్రిపురతో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియనుంది. ఎస్ఐఆర్‌కు సహకరించాలని అన్ని రాజకీయ పార్టీలకు ఈసీ విజ్ఞప్తి చేసింది.ఏపీలో జూన్ 5 నుంచి 14 వరకు ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. అదే నెల 15 నుంచి జులై 14 వరకు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించనున్నారు. అనంతరం జులై 21న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటిస్తారు. జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారు.

తెలంగాణలో జూన్ 15 నుంచి 24 వరకు సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి సర్వే చేపడతారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించి.. అదే రోజు నుంచి సెప్టెబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు.

## ఎన్నికల అనంతరం హింసపై విచారణ..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నల్ల కోటు ధరించి.. కలకత్తా హైకోర్టుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘర్షణల కు సంబంధించిన కేసుపై ఆమె స్వయంగా వాదనలు వినిపించనున్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అయిన కల్యాణ్ బందోపాధ్యాయ్ కుమారుడు శిర్షన్య ఈ పిటిషన్ దాఖలు చేశారు.

మమత నల్ల కోటు ధరిస్తూ.. కోర్టుకు వస్తున్న దృశ్యాలను తృణమూల్ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇది ఆమె నిబద్ధతకు నిదర్శనంగా అభివర్ణించింది. 'బెంగాల్ ప్రజలకు అవసరమైన సమయంలో ఎప్పుడూ మమత వారికి అండగా నిలుస్తారు. సత్యం, న్యాయం, రాజ్యాంగ విలువల కోసం తన పోరాటానికి కట్టుబడి ఉంటారు. ద్వేషపూరిత రాజకీయాలకు అతీతంగా నిలుస్తారు. కరుణ, ధైర్యం, దృఢ విశ్వాసాన్ని ఆమె ప్రదర్శిస్తున్నారు. అన్యాయమైన సర్‌తో పాటు భాజపా అనాగరిక ప్రవర్తను ఆమె బలంగా వ్యతిరేకిస్తారు' అని ఆ పోస్టులో రాసుకొచ్చింది. కాగా.. ఎన్నికలకు ముందు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విచారణలో భాగంగా దీదీ సుప్రీం కోర్టులో స్వయంగా వాదనలు వినిపించిన సంగతి

# మెట్రోలో ప్రయాణించిన ఉబర్ సీఈఓ..

మొదటిపేజీ తరువాయి

మోదీ జాకెట్ ధరించి.. ఒక సాధారణ ప్రయాణికుడిలా ఖోస్రోషాహి మెట్రోలో ప్రయాణించారు. 'లక్షలాది మంది ప్రజలు తమ రోజువారీ విధులకు వెళ్లేందుకు ఈ మెట్రోను ఉపయోగిస్తున్నారు' అని ఆయన అన్నారు. ఉబర్ యాప్ ద్వారా మెట్రో టికెట్ బుక్ చేసుకుని తన ప్రయాణాన్ని పూర్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రయాణం ఎంతో సాఫీగా, సమర్థవంతంగా సాగిందన్నారు. సాధారణ ప్రజలకు ఇది అందుబాటు ధరలో ఉందని, నమ్మదగినదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉబర్ కేవలం కార్ రైడ్‌లకే పరిమితం కాదన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటో, బస్సులు, మెట్రో వ్యవస్థలతో సహా అన్ని రవాణా మార్గాలను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకురావడమే తమ కంపెనీ లక్ష్యమన్నారు. భారత్‌లోని ప్రజా రవాణా వ్యవస్థలతో ఉబర్ తన భాగస్వామ్యాన్ని పెంచుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా తమ యాప్ ద్వారా కోటికి పైగా మెట్రో రైడ్‌లు బుక్ అయ్యాయన్నారు.

అమరావతి: జడ్ కేటగిరి భద్రతలో ఉన్న మంత్రి నారా లోకేశ్ (ఛీుతీు ూశీవఎంష్ట్ర) తన వాహనశ్రేణిని కుదించుకోవాలని నిర్ణయించారు. కాన్వాయ్‌ని సగానికి కుదించాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలిచ్చారు. దీంతో లోకేశ్ కాన్వాయ్ రెండు వాహనాలకే పరిమితం కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతలో ఉన్న లోకేశ్‌కు నిబంధనల ప్రకారం తగినన్ని వాహనాలు ఉండాలి. అయినా, తన కాన్వాయ్‌ని తగ్గించాలని ఆదేశించారు.

# వాహనశ్రేణి కుదించుకోవాలని


మొదటిపేజీ తరువాయి

ఒక్కో వాహనంలోనే వచ్చిన మంత్రులు

సీఎం క్యాంపు కార్యాలయంలో లోకేశ్‌తో అల్పాహార విందుకు పలువురు మంత్రులు హాజరయ్యారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్కార్ట్ వాహనం కూడా లేకుండానే అక్కడి వచ్చారు. మంత్రులు అనిత, సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, మండిపల్లి, డీఎస్‌బీవీ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు ఎస్కార్ట్ కాకుండా ఒక్కో వాహనంలోనే చేరుకున్నారు.

# పెళ్లిదండలతోనే నవ వధువు మృతి..

మొదటిపేజీ తరువాయి



విశాఖపట్నం: పెళ్లి సందడితో కళకళలాడిన ఆ కుటుంబాల్లో ఒక్కసారిగా తీవ్ర విషాదం నెలకొంది. విశాఖలోని అగనంపూడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ వధువు మృతిచెందింది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అగనంపూడి ప్రాంతానికి చెందిన నరసింగరావుకు వాడచీపురుపల్లికి చెందిన రామేశ్వరితో బుధవారం రాత్రి వివాహమైంది. వాడచీపురుపల్లిలోని వధువు ఇంట్లో పెళ్లి జరిగింది. గురువారం మధ్యాహ్నం వరుడి ఇంటికి నూతన దంపతులు బయల్దేరారు. ఈ క్రమంలో అగనంపూడి సమీపంలో కారు అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో వధువు రామేశ్వరి మృతిచెందగా.. వరుడు నరసింగరావుతో పాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెళ్లిదండలతో ఉండగానే వధువు మృతిచెందడం స్థానికులను కలచివేసింది. ఈ ప్రమాదం ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్

### పి ఎం జె జ్యువెలరీ షాప్ దోపిడీ కేసులో కరుడుకట్టిన అంతర్ రాష్ట్ర దోపిడీ ముఠాను అరెస్ట్



**జనసముద్రం న్యూస్ మే 14**

క్రైమ్ నెంబర్ 245/2026 ఖ/ సెక్షన్ 310(2), 311, 109 బి ఎన్ ఎస్ సెక్షన్.25(1)(ఖ), 27 ఇండియన్ ఆర్మ్స్ యాక్ట్స్ పోలీస్ కరీంనగర్-2 టౌన్ఈ ఘటన 03-05-2026 రోజున కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కరీంనగర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పిఎంజె జ్యువెలరీ షాపులో జరిగింది. ఈ దోపిడీలో 161.4 తులాల బంగారు ఆభరణాలు 112 క్యారెట్ల వజ్రాభరణాలు కలిపి మొత్తం రూ.82,02,000 విలువైన ఆభరణాలు దోచుకెళ్లబడింది. ఈ ఘటనలో నలుగురు స్టాఫ్ గాయపడ్డారు.ఈ ఆపరేషన్‌ను ప్రస్తుతం బీహార్ జైలులో ఉన్న అంతర్రాష్ట్ర గ్యాంగ్ హ్యాండ్లర్ మరియు ది గోల్డెన్ థీఫ్ గా పేరొందిన సుభోద్ సింగ్ ప్రణాళికా బద్ధంగా నిర్వహించాడు.ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్‌ను 13-05-2026న సాయంత్రం 4:00 గంటల సమయంలో వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద అరెస్ట్ చేశారు.మరో ఇద్దరు నిందితులు రవీష్ కుమార్ ఏ ప్రద్యుమన్ మరియు మెహతాబ్ ఖాన్‌లను బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై తీసుకువచ్చారు.రఘునాథ్ కర్మాకర్ విచారణలో బీహార్ మరియు బెంగాల్ కేంద్రంగా పనిచేస్తున్న అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా గురించి కీలక సమాచారం బయటపడింది. ఈ ముఠా బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో జ్యువెలరీ షాపులు మరియు బ్యాంకులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.ది గోల్డెన్ థీఫ్ గా పేరొందిన సుభోద్ సింగ్ నాయకత్వంలో ఈ గ్యాంగ్ ఏర్పడినట్లు విచారణలో తేలింది. ఈ ముఠా ముందస్తుగా రేక్కీ నిర్వహించడం, నేరము చేసిన తరువాత తప్పించుకునే మార్గాలను గుర్తించడం, నకిలీ ఆధార్ కార్డులు, నకిలీ బైక్ నంబర్ ప్లేట్లు ఉపయోగించడం, తప్పుడు పేర్లతో లాడ్జిలలో ఉండడం, ఆధునిక సాంకేతికత వినియోగించడం వంటి పద్ధతులతో ఆయుధాలతో దోపిడీలు నిర్వహించేది.సుభోద్ సింగ్ మరియు అతని అనుచరుల ప్రణాళిక ప్రకారం కింది నిందితులు తెలంగాణకు రెండు నెలల క్రితం వచ్చారు:రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్
రవీష్ కుమార్ ఏ ప్రద్యుమన్
రాధే ఏ అభయ్ ఏ ప్రమోద్ గోస్వామి
మిశ్రా
సూర్యమణి కుమార్ ఏ సనోజ్
తెలంగాణలోకి ప్రవేశించే ముందు వీరు జార్ఖండ్-పశ్చిమ బెంగాల్ సరిహద్దులో మెహతాబ్ ఖాన్ వద్ద ఒక్కో సిమ్ కార్డును రూ.10,000 చొప్పున కొనుగోలు చేశారు. అనంతరం వీరు ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో తిరుగుతూ జ్యువెలరీ షాపులు, బ్యాంకుల పై రేక్కీ నిర్వహించారు.
చివరకు కరీంనగర్‌లోని పి ఎం జె జ్యువెలరీ షాప్‌ను లక్ష్యంగా ఎంచుకుని పెద్దపల్లిలోని ఒక లాడ్జ లో బస చేశారు. 01-05-2026 రోజున ధర్మపురిలోని విజయలక్ష్మి గెస్ట్ హౌస్‌కు మారి దోపిడీకి సిద్ధమయ్యారు.సుభోద్ సింగ్ అనుచరుల సమాచారంతో రఘునాథ్ కర్మాకర్ మంచిర్యాలకు వెళ్లి రైలులో చంద్రపూర్ సమీపానికి చేరుకున్నాడు. అక్కడ ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు 02-05-2026 న గడ్‌చందూర్ పరిసరాల్లో ఆరు పిస్టల్స్ మరియు మ్యాగజైన్లు అందజేశారు. అనంతరం రఘునాథ్ కర్మాకర్ ఆయుధాలతో ధర్మపురికి తిరిగి వచ్చాడు.03-05-2026న ఉదయం ఐదుగురు నిందితులు ధర్మపురిలో వారు ఉన్న లాడ్జ ఖాళీ చేసి రెండు బైక్‌ల పై బయలుదేరారు. బ్యాగులను కొండ ప్రాంతంలో దాచిపెట్టి, అక్కడే వారి బైక్ నంబర్ ప్లేట్లు మార్చి, వెలిచాల ఎక్స్ రోడ్ వద్దకి చేరుకొని అక్కడ టిఫిన్ చేసి, దోపిడీ ప్రణాళికను మరోసారి చర్చించారు.తరువాత ఉదయం 10:50 గంటలకు పి ఎం జె జ్యువెలరీ షాప్‌కు చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం రాధే ఏ అభయ్ కస్టమర్‌లా షాప్‌లోకి వెళ్లి పరిస్థితిని గమనించాడు. రాధే మెస్సేజ్ ఇచ్చిన తర్వాత మిగతా నిందితులు లోపలికి ప్రవేశించి సిబ్బందిని ఆయుధాలతో బెదిరించారు. నగలు దోచుకొనుచునడగా స్టాఫ్ ప్రతిఘటించడముతో నిందితులు వారి వద్ద ఉన్న ఆయుదాలతో స్టాఫ్ పై కాల్పులు జరిపారు.నిందితులు షాప్ నుండి పారిపోతూ వారు షాపులో దోచుకున్న ఒక ఆభరణాల బ్యాగ్‌ను తీసుకుని పారిపోయారు. ఆందోళనలో మరో బ్యాగ్‌ను షాప్‌లోనే వదిలివేశారు. ముందుగా నిర్ణయించిన మార్గంలో ధర్మపురికి చేరుకున్నారు.సనోజ్, రాధే ఏ అభయ్, ప్రద్యుమన్ గోదావరి నది ఒడ్డున పల్సర్ బైక్‌ను వదిలి నడుచుకుంటూ నది దాటి మంచిర్యాల నుంచి రైలులో పరారయ్యారు.మరోవైపు రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్ మరియు మిశ్రా ఆభరణాల బ్యాగ్‌తో అపాచీ బైక్‌పై గుండాల అడవి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ తెలుపు రంగు క్రెటా కారులో వచ్చిన వ్యక్తులకు బ్యాగ్ మరియు బైక్ అప్పగించి సమీప రైల్వే స్టేషన్ ద్వారా బీహార్‌కు పారిపోయారు.సాంకేతిక నిఘా ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఇప్పటివరకు 13 మంది నిందితులను గుర్తించాయి.ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, నకిలీ ఆధార్ కార్డులు, రూ.51,000 ల నగదు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని కోర్టులో హాజరుపరుస్తున్నారు.మిగిలిన నిందితులు మరియు దోచుకెళ్లిన ఆభరణాల కోసం ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి.నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకొన్న వస్తువులు నగదు -- రూ.51,000/-మొబైల్ ఫోన్లు -- 2సిమ్ కార్డులు -- 2 నకిలీ ఆధార్ కార్డుఅరెస్ట్ చేసిన నిందితుల వివరాలు రఘునాథ్ కర్మాకర్ ఏ జాగీర సింగ్ తండ్రి లేట్ కాళిదాస్ కర్మాకర్, వయస్సు 41 సంవత్సరాలు, కులం: హిందూ లోహర్, వృత్తి: కార్ డ్రైవర్, నివాసం: మల్లిక్ పడ, సాల్వన్ గ్రామము, అసన్సోల్ సౌత్ మండల్, పాశివర్ధన్, వెస్ట్ బెంగాల్, (ఇతనిపై వివిధ రాష్ట్రాల్లో దోపిడీ, హత్య, ఆయుధ చట్టాల కింద 7 కేసులు ఉన్నాయి) రావిష్ కుమార్ ఏ ప్రద్యుమన్ తండ్రి శంకర్ ప్రసాద్, వయస్సు 23 సంవత్సరాలు, కులం: యాదవ్, వృత్తి: కూలి, నివాసం: గవాల్ బిఘ గ్రామం, హిల్స మండలం, నలంద జిల్లా, భీహార్ రాష్ట్రం. (ఇతనిపై దొంగతనం, దోపిడీ, హత్య, ఆయుధ చట్టాల కింద 15 కేసులు ఉన్నాయి) మెహతాబ్ ఖాన్ తండ్రి మహబూబ్ ఖాన్, 32 సం. ముస్లిం, నివాసం. నూరుద్దీన్ రోడ్, అసన్సోల్ సౌత్ పి.యస్, పచ్చిమ్ బర్దన్, వెస్ట్ బెంగాల్. (నేరానికి ఉపయోగించిన సిమ్ కార్డులు సరఫరా చేసిన వ్యక్తి) పరారీలో ఉన్న నిందితులు సుభోద్ సింగ్ (గ్యాంగ్ లీడర్) రాధే మిశ్రా ఏ అభయ్ ఏ ప్రమోద్ గోస్వామి మిశ్రా సూర్యమణి కుమార్ ఏ సనోజ్ లాజిస్టిక్ ఏర్పాట్లు చేసిన వ్యక్తి ఆపరేషన్ సమన్వయకర్త నేరానికి డబ్బు సమకూర్చిన వ్యక్తి రేకీ నిర్వహించిన వ్యక్తి క్రెటా కారు డ్రైవర్ (గ్యాంగ్ సభ్యుడు) పోలీసుల సూచనలు కరీంనగర్ పోలీసులు బ్యాంకులు, జ్యువెలరీ షాపులు, లాడ్జిలు గెస్ట్ హౌస్ యజమానులకు కింది జాగ్రత్తలు పాటించాలని సూచించారు నాణ్యమైన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నిరంతరం పర్యవేక్షించాలి. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను నియమించి అప్రమత్తంగా ఉంచాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలిలాడ్జిలు గెస్ట్ హౌస్‌లు సరైన ఐడీ ధృవీకరణ తర్వాత మాత్రమే గదులు ఇవ్వాలి.నగదు, బంగారం రవాణా సమయంలో భద్రతా నియమాలు పాటించాలి. ఎమర్జెన్సీ అలారం వ్యవస్థలు, పానిక్ బటన్లు ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.కరీంనగర్ పోలీసులు శాస్త్రీయ ఆధారాలు సీసీటీవీ ఫుటేజ్ సాంకేతిక విశ్లేషణ మరియు అంతర్రాష్ట్ర సమన్వయంతో దర్యాప్తు కొనసాగుతోందని, మిగిలిన నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు

## విద్యా వారోత్సవాల్లో భాగంగా బడి బాట కార్యక్రమం విజయవంతం

**•ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంది: రవీందర్ గౌడ్**



**ఎల్కతుర్తి, మే 14(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం, విద్యా వారోత్సవాల్లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బావుపేట, తిమ్మాపూర్, ఎల్కతుర్తి, దామెర గ్రామాల్లో చేపట్టిన బడి బాట ర్యాలీలు ప్రజలను ఆకట్టుకున్నాయి.విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ "ప్రతి చిన్నారి బడిలో చేరాలి", "ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య" వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.బావుపేట పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు ఎల్. మనోహర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధన, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. చదువుకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరయ్య చారి, శ్రీధర్, సునీత, మర్రి రవికుమార్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, కారోబార్ మొగిలయ్య, గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి

**•జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**•ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, నాబార్డ్, పరిశ్రమల శాఖ, తహసీల్దార్లు ఇతర శాఖల అధికారులతో సమీక్ష**



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 14**

జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ), స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్ డబ్ల్యూసీ), నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డీ ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల ఆధ్వర్యంలో పంట ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. స్థలాలు గుర్తించాలని, నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నరసింహ, నాబార్డ్ డీడీఎం దిలీప్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఎస్ డబ్ల్యూసీ, ఎఫ్ సీ ఐ అధికారులు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి జిల్లా ఎస్పీ.

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 14**



గోవుల అక్రమ రవాణా వంటి సమాచారం హెల్ప్‌లైన్ నంబర్ 8712537826 కు అందించాలి
రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు,సామరస్య వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారు హిందు సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు.
గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో హిందు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా సరిహద్దుల్లో మూడు చెక్ పోస్ట్ లు ఏర్పాటుతో పాటుగా ప్రతి స్టేషన్ పరిధిలో 24/7 వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాడం జరిగిందన్నారు.పశువుల రవాణాపై 1977 నాటి గోవధ నిరోధక చట్టం, 1978 నాటి ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ యానిమల్స్ రూల్స్, 1960 నాటి ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ చట్టాలను కచ్చితంగా అమలు చేయాడం జరుగుతుదన్నారు. పశువుల రవాణా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని, పశువుల రవాణాపై అనుమానాల పేరుతో రోడ్ల దిగ్బంధనలు ఘర్షణాత్మక పరిస్థితులు సృష్టించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే రౌడీ,సస్పెక్ట్ షీట్లు కూడా తెరవబడతాయని స్పష్టం చేశారు.గత సంవత్సరం రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఈసందర్భంగా గుర్తు చేశారు.పశువుల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ 8712537826 కి లేదా నోడల్ అధికారి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ 87126 56410 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని,పశువులను అక్రమంగా తరలించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు.సీజ్ చేసిన పశువుల కోసం జిల్లాలో 09 ఆశ్రయ కేంద్రాలు ఉన్నాయని,ఆశ్రయా కేంద్రాల వద్ద వెటర్నరీ డాక్టర్ తో పాటుగా మేత, నీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈసమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ రవి, ఎస్.ఐ శ్రీకాంత్ హిందూ సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు

## 14 పంటల మద్దతు ధరలు పెంచినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషే

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 14**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో గౌరవ శ్రీ ప్రధాని నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది నిన్నటి రోజున 14 పంటలు మద్దతు ధరలు పెంచడం ద్వారా రైతులకు శుభ పరిమాణం జై జవాన్ జై కిసాన్ రైతే రాజుగా ఆదుకునేది భారతీయ జనతా పార్టీ అది నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో రానున్న రోజుల్లో కూడా మద్దతు ధరలు రైతులను ఆదుకోవడం రైతులు రాజుగా చూడాలని ధ్యేయం నెరవేర్చే గల పార్టీ ఏదైనా ఉన్నాదంటే అది భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ హరి యాదవ్ దాసరి గణేష్ ఎస్సీ మోర్చ వైస్ ప్రెసిడెంట్ ఉదుగుల యాదగిరి ప్రదీప్ రెడ్డి గంట బాలకృష్ణ నాంపల్లి ప్రశాంత్ సతీష్ దాసరి పవన్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎల్కతుర్తిలో ప్రజానాట్యమండలి గోడపత్రిక ఆవిష్కరణ

**•కళల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన ప్రజానాట్యమండలి**
**•తెలంగాణ పోరాట చరిత్రలో ప్రజానాట్యమండలి కీలక పాత్ర**
**•జానపద కళారూపాల పరిరక్షణలో ప్రజానాట్యమండలి సేవలు**
**•ప్రజా సమస్యలనే ఇతివృత్తాలుగా తీసుకున్న ప్రజానాట్యమండలి**
**•భూమి బాగోతం, మాభూమి నాటకాలతో ప్రజల్లో చైతన్యం**
**•రాష్ట్రవ్యాప్తంగా మహాసభల విజయానికి పిలుపు**



**ఎల్కతుర్తి మే 14(జనసముద్రం)**

తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరు రాములు, కర్రే లక్ష్మణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గడ్డం రాజనర్సు పాల్గొని మాట్లాడారు.వక్తలు మాట్లాడుతూ..1943లో కళ ప్రజల కోసం అనే ఆశయంతో బాల్‌రాజ్ సహాని, పృథ్వీరాజ్ కపూర్, ముల్క్‌రాజ్ ఆనంద్, హరీష్ తదితరుల ఆధ్వర్యంలో బొంబాయిలో ఐపిటిఏ (ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్) స్థాపించబడిందని తెలిపారు.అదే ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో ఐపిటిఏ అనుబంధంగా ప్రజానాట్యమండలి ఏర్పడిందన్నారు. ప్రజా సమస్యలను కళారూపాలుగా మలిచి ప్రజల్లో చైతన్యం కలిగించడం, గ్రామీణ జీవన విధానాలను జానపద కళల ద్వారా ప్రతిబింబించడం ప్రజానాట్యమండలి ముఖ్య ధ్యేయమని పేర్కొన్నారు.హిట్లర్ ఫాసిజాన్ని వ్యతిరేకిస్తూ పాటలు, నాటికలు, యక్షగానాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రజానాట్యమండలి అండగా నిలిచిందన్నారు. "మాభూమి", "ముందడుగు" నాటకాలు, "కష్టజీవి" బుర్రకథ వంటి కళారూపాలు తెలంగాణ ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగిలించాయని గుర్తు చేశారు.1948లో నిషేధానికి గురైన ప్రజానాట్యమండలి, కొన్నేళ్ల విరామం అనంతరం 1974లో తిరిగి పునర్నిర్మాణం చేయబడిందన్నారు. అప్పటి నుంచి ప్రజా సమస్యలపై కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు కొనసాగిస్తున్నదని తెలిపారు.భూమి సమస్యలపై "భూమి బాగోతం" నృత్యనాటిక వేలాది ప్రదర్శనలు ఇచ్చిందని, "అందరూ బ్రతకాలి" వంటి సామాజిక నాటకాలు ప్రజల్లో విశేష స్పందన తెచ్చాయని వివరించారు.బుర్రకథ, పల్లెసుద్దులు, డప్పు, కోలాటం వంటి జానపద కళారూపాలను పరిరక్షిస్తూ, వీధి నాటకాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజానాట్యమండలి నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు తండా మొండయ్య, గ్రామ కార్యదర్శి వేముల కృష్ణకర్, నాయకులు బిల్కూరు తులసిరామ్, ఎర్ర ప్రకాష్, రాజం రాజు, ఎండి రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లగారి శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పిట్టల అశోక్ కుమార్తె నిశ్చితార్థం వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్.ఈ వేడుకలో బీబీనగర్ బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు మరియు 6 వార్డ్ సభ్యులు దేవరుప్పల పృథ్వీరాజ్,నాయకులు దేవరకొండ శ్రీనివాస్, అమృతం శివకుమార్, పరంకుశం,టంటం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని చిన్నపలుగు తండాకు చెందిన బాణోత్ లక్ష్మి - శ్రీను నాయక్ లకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకుని,గురువారం రోజున గృహప్రవేశ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో లబ్ధిదారుని కోరిక మేరకు,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచనలతో,వారి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,చిన్నపలుగు తండా సర్పంచ్ బాణోత్ నీల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకం....

### భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్....





**మెదక్ జిల్లా, ప్రతినిధి మే14( జన సముద్రం న్యూస్):-**
ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ అన్నారు. గురువారం ఎంపిక చేసిన రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాలను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, 18 సంవత్సరాలు నిండిన వారు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. యువ ఓటర్ల నమోదు, మహిళల భాగస్వామ్యం, దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఇంటింటి సర్వేలు, పోలింగ్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాలపట్టికలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని, అక్టోబర్ 27, 2025 నాటికి ఉన్న ఓటర్లందరికీ పాక్షికంగా పూరించిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫారమ్‌ల సేకరణ కోసం బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని కనీసం 3 సార్లు సందర్శించేలా చూడాలని, ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు.ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. హై-రైజ్ బిల్డింగ్‌లు, మురికివాడలలో కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, ఒక కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారికి ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరడం జరిగిందని, ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించిన తర్వాత అట్టి జాబితాను వెబ్‌సైట్‌లో, స్థానిక కార్యాలయాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపుల కోసం ఫారమ్ 6, 7, 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను సమకూర్చడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించడంజరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మే 14**
కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు రైస్ మిల్లును జిల్లా ఎస్పీ సందర్శించి విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు ధాన్యం లోడింగ్ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్ యాజమాన్యానికి సూచించారు
అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులుదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు



ఎస్పీ వెంట సి.ఐ రవీందర్ ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## పెద్దవీడులో అట్టహాసంగా ప్రారంభమైన 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట'

**షాబాద్,జనసముద్రం న్యూస్ (మే 14)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమం గురువారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని పెద్దవీడు గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు మరియు ప్రజా ప్రతినిధులు కలిసి బడిబాట బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటి కి తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు మరియు సర్పంచ్ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సర్కారు బడుల్లో అందిస్తున్న ఉచిత భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు మరియు ఇంగ్లీష్ మీడియం బోధన గురించి గ్రామస్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని 'సర్కారు బడి - చదువుల గుడి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి బిడ్డ బడికి వెళ్లాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న నాణ్యమైన విద్యను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా బడిబాట ద్వారా అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



## తొలిసారిగా మంత్రి పదవి చేపట్టి 40 ఏళ్లు పూర్తిఅవుతున్న సందర్భంగా భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మంత్రి శ్రీ తుమ్మల.





**జన సముద్రం న్యూస్ మే 14 జిల్లా స్టాపర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.గురువారం నాడు స్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయనకు దేవస్థానం ఈవో దామోదర్ రావు మరియు అర్చక స్వాములు దేవస్థానం సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి పట్టు వస్త్రాలు మరియు జ్ఞాపికను అందించి స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి క్షేత్రం దక్షిణ భారతదేశానికి కాకుండా ప్రపంచమంతటికి శ్రీరాముడు అంటే భద్రాద్రిగా ప్రతి ఇంట్లో ప్రతి గ్రామంలో ఆయన గారి కళ్యాణం చేసుకునేటువంటి కలియుగ రాముడు శ్రీ సీతారామచంద్ర స్వామి అని అన్నారు. భద్రాద్రి రాములు గారి సన్నిధిలో 1986 ఎన్టీ రామారావు సీఎంగా ఉన్న సమయంలో భద్రాద్రి క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని అంతేకాకుండా 1986 మే 14న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, ఏ ప్రభుత్వంలో ఉన్న భద్రాచలం పట్టణం కోసం, మన్యం ప్రాంతాల కోసం, దేవస్థానం అభివృద్ధి కోసం కృషి చేశానని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం పునరుద్ధరణ కార్యక్రమాలు ఈ నెలలో ప్రారంభమవుతాయని, సుమారు 350 కోట్ల రూపాయలు ఈ క్షేత్రం యొక్క అభివృద్ధి కోసం ఆయన చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగిందని, ఈ నెలలోనే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, పూర్తిగా ఆగమ శాస్త్ర ప్రకారము వేద పండితుల, స్థానిక పెద్దల ఆలోచనలకు అనుగుణంగా ఈ క్షేత్రం అభివృద్ధి జరగాలని, భద్రాద్రి పుణ్యక్షేత్రం పూర్తిస్థాయిగా అభివృద్ధి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. అలాగే భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులతో పాటు పర్ణశాల లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయిస్తామని, ఈ నెలలో దేవస్థానం, ఇరిగేషన్, ఆర్ అండ్ బి ముఖ్యమైన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన అన్ని పనులు భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు ప్రారంభించి పుష్కరాల నాటికి పూర్తి కావాలని అలాగే ప్రసాద్ పథకానికి సంబంధించిన పనులు పుష్కరాల పనులకు ఆటంకం కలగకుండా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సోడా చైర్మన్ పువ్వాడ దుర్గాప్రసాద్, సర్పంచ్ పూణెం కృష్ణ భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, అర్చకస్వాములు స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త మట్టి కుప్పలు శుభ్రం చేయిస్తున్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 15**
కూకట్పల్లి అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గురు గోవింద్ సింగ్ నగర్ కాలనీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త మరియు మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని సి.ఎం.సి అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి గురు గోవింద్ సింగ్ నగర్ కాలనీ లో ఉన్న చెత్త మరియు మట్టిని తొలగించడం జరుగుతుందని వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్త మరియు మట్టిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని,



రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు తెలియచేసారు. సి.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అగ్రవాసు, మల్లయ్య, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్ మరియు వెంకటరెడ్డి, సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు మోదీ భరోసా -- వడ్ల మద్దతు ధర పెంపుపై ఏనుగు సుదర్శన్ రెడ్డి రైతులతో సంబరాలు

- పాత మద్దతు ధర రూ.2,300 నుంచి కొత్తగా రూ.2,372కి పెంపు -- రైతుల్లో హర్షం
- రైతు సంక్షేమమే ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**
మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏదులాబాద్ డివిజన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల కోసం వడ్ల కనీస మద్దతు ధర (ఎంఎస్పి)ను పాత ధర రూ. 2,300 నుండి కొత్తగా రూ. 2,372కు పెంచి,క్వింటాల్‌కు రూ. 72 అదనంగా ప్రకటించడం పట్ల మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి వడ్లు కొనుగోలు కేంద్రంలో సంబరాలు నిర్వహించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.."భారతదేశ రైతన్నను అన్నదాతగా భావించి,వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.రైతు ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది.వడ్ల మద్దతు ధర పెంపు కూడా అందులో భాగమే" అని అన్నారు.అలాగే,పీఎం - కిసాన్,ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వంటి పథకాల ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతోందని తెలిపారు.రైతు పండించిన ప్రతి గింజకు సరైన గిట్టుబాటు ధర అందేలా కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.వడ్లు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సుత్తి,బస్తాలు,లేబర్ చార్జీలు మరియు ఇతర సౌకర్యాలు కల్పించడం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.చివరగా, "రైతు బలపడితే దేశం బలపడుతుంది అనే నమ్మకంతో ప్రధాని నరేంద్ర మోడీ రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు.దేశ రైతాంగం ఎల్లప్పుడూ మోదీ నాయకత్వానికి అండగా ఉంటుంది" అని ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు కప్పర గళ్ళ కరుణాకర్,మాజీ సర్పంచ్ బట్టే శంకర్,మాజీ అధ్యక్షులు జిల్లా,మీడియా కన్వీనర్ చలవాది ప్రవీణ్ రావు,మండల ప్రధాన కార్యదర్శి పాలు భాస్కర్ గౌడ్,బూత్ అధ్యక్షులు ఎర్రోళ్ల మురళి,ఆముద రాము,సంకు మల్లేష్,గట్టుపల్లి మల్లేష్ ముదిరాజ్,కుమారస్వామి,రామచందర్,రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మే 14**
కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మామిడి ప్రభాకర్ రెడ్డి ఇటీవల గుండెకు సంబంధించిన చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారిని గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు అలాగే అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గొల్లపల్లి వెంకటేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ప్రగడ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సర్పంచులు నాగరాజు మల్లేశం కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు సీనియర్ నాయకులు చంద్రయ్య గౌడ్ భూమా రెడ్డి శివతేజ సుమన్ అన్వేష్ కొండాపూర్ గ్రామ నాయకులు బెదిరి దేవయ్య కేతిరెడ్డి మోహన్ రెడ్డి గడ్డం రాజిరెడ్డి ఎక్కల దేవి దేవేందర్ డాక్టర్ శంకర్ రవీందర్ లింగారెడ్డి దేవరాజు చంద్రయ్య రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## తాటి మండువలో దారుణం ... ఇనుప కమ్మరికత్తితో గీత కార్మికుడి హత్య

**ఎల్కతుర్తి మే 14 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తాటి వనంలో యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన గురువారం స్థానికంగా కలకలం రేపింది.పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గౌడిశాల విజయ్ కుమార్ (30) ప్రతిరోజులాగే తన వృత్తి అయిన కళ్ళు గీసే పనిలో నిమగ్నమై ఉన్నాడు.ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన అక్కినేపల్లి అఖిల్ కళ్ళు కావాలని అడగగా విజయ్ కుమార్ కళ్ళు ఇచ్చాడు. అనంతరం అక్కడే కూర్చొని కళ్ళు తాగుతున్న అఖిల్ కొంతసేపటి తర్వాత విజయ్ కుమార్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. తన భార్యతో అక్రమ సంబంధం



ఉందంటూ ఆరోపిస్తూ తన వెంట తెచ్చుకున్న కమ్మరి కత్తితో విజయ్ కుమార్‌పై దాడి చేసినట్లు మృతుడి భార్య గౌడిశాల శ్వేత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.దాడిలో తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడి ఉన్న విజయ్ కుమార్‌ను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.అనంతరం అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు.మృతుడి భార్య శ్వేత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## రిపోర్టర్ సత్యం నూతన గృహప్రవేశానికి హాజరైన టీజేఏ జిల్లా అధ్యక్షుడు షానుర్ బాబా

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ రాజ్ న్యూస్ రిపోర్టర్ గుండ్లపల్లి సత్యం గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మహ్మద్ షానుర్ బాబా.వారితో పాటు జర్నలిస్టులు శేఖర్,నరేష్,రవి కిరణ్ ఉన్నారు.



# "22 ఏళ్లుగా కాంగ్రెస్ జెండానే మోశా... రంగులు మార్చే వారికి నన్ను విమర్శించే హక్కు లేదు"

- గురిగింద తను నలుపు ఎరగదన్న చందంగా కొందరి ప్రవర్తన ఉన్నదని మణుగూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినాకి నవీన్ ఘాటు విమర్శలు.
- "పార్టీ కోసం అప్పులు చేసి ఆఫీస్ నడిపాం... కానీ పార్టీని ఎప్పుడూ అమ్ముకోలేదు"
- "ఊసరవెల్లిలా పార్టీలు మారిన వారు విధేయత గురించి మాట్లాడటం హాస్యాస్పదం"

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు రాజకీయాల్లో కాంగ్రెస్ అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినాకి నవీన్ మీడియాతో మాట్లాడుతూ, పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు."గత 22 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పనిచేస్తున్నాను. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎన్నో కష్టాలు, అక్రమ కేసులు బనాయించిన అవమానాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ జెండాను ఎప్పుడూ వదల్లేదు" అని ఆయన స్పష్టం చేశారు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే "పాయం వెంకటేశ్వర్ల ఓటమికి పనిచేసింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు.

పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వ్యతిరేకంగా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పనిచేసి ఊసరవెల్లిలా రంగులు మార్చే వ్యక్తులు ఎవరో కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలుసనీ నవీన్ ఆరోపించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఎమ్మెల్యే పాయం గెలుపు కోసం గట్టిగా కష్టపడ్డామని గుర్తు చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ ఓటమికి గట్టిగా ప్రయత్నించి, అనంతరం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి రాజకీయ లబ్ధి పొందేందుకు పార్టీ మారింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు."ఊసరవెల్లిలా రంగులు మార్చే మీరు నా గురించి మాట్లాడే స్థాయి లేదు" అంటూ ఘాటుగా హెచ్చరించారు.



మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినాకి నవీన్.

"కడుపు కాలినా... కాయకష్టం చేసినా కాంగ్రెస్‌ను విడిచిపెట్టలేదు"

ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదురైనా, అక్రమ కేసులు బనాయించిన, అవమానాలకు గురిచేసిన కాయకష్టం చేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశానని నవీన్ తెలిపారు. ఒక దశలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి అద్దె కట్టలేని పరిస్థితులు వచ్చాయని, పార్టీ జెండాలు కొనడానికి కూడా అప్పులు చేసి పార్టీని నిలబెట్టామని గుర్తుచేసుకున్నారు.

"పదేళ్లు ప్రతిపక్షంలో ఉండి కూడా పార్టీకి వెన్నుపోటు పొడవలేదు. అధికార పార్టీ కోసం పదవుల వెంట పరుగులు పెట్టలేదు. కాంగ్రెస్ జెండాను గుండెల్లో పెట్టుకొని ముందుకు నడిచాం" అన్నారు.

"రాహుల్ గాంధీ సభకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ చేసినవారే ఇప్పుడు కాంగ్రెస్ నాయకులా?"

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు (ఎల్ ఓ పి) లీడర్ రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రస్తుత రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి, మణుగూరుకు వచ్చినప్పుడు బహిరంగ సభకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ నిర్వహించిన వ్యక్తులే ఇప్పుడు కాంగ్రెస్‌లో జిల్లా నాయకులమంటూ తిరుగుతున్నారని విమర్శించారు.

"పార్టీని బలహీనపరిచిన వారు ఈరోజు పదవుల కోసం పగటి కలలు కంటున్నారు" అని మండిపడ్డారు.

"డీసీసీ, ఎమ్మెల్యే నా కష్టాన్ని గుర్తిస్తారు"

ఉమ్మడి జిల్లా మంత్రులు డీసీసీ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిలో ఉన్న నాయకులు సూచనల మేరకు పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నానని తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నానన్నారు. తన కష్టం, పార్టీ పట్ల విధేయతను గుర్తించి భవిష్యత్తులో ఏ పదవి చేపట్టడానికైనా సిద్ధంగా ఉన్నానని మళ్లీ మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అవకాశం కల్పిస్తారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన పార్టీనీ నష్టపరిచిన వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎన్నడూ ఎంపిక చేయదని గోడ మీద పిల్లలను

కోవర్టులను పార్టీకి దూరంగా ఉంచడం మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

"చౌకబారు ఆరోపణలు చేసే వారు ముందుగా తమ గతం చూసుకోవాలి"

తనపై అసత్య ప్రచారం చేస్తున్న వారు ముందుగా తమ రాజకీయ చరిత్రను చూసుకోవాలని నవీన్ హెచ్చరించారు.

"ఒకే జెండాను 23 ఏళ్లుగా మోస్తున్న నాపై ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం హాస్యాస్పదం. పార్టీలు మారుతూ పదవుల కోసం పరుగులు పెట్టే వారు నన్ను విమర్శించడం విచిత్రంగా ఉంది" అన్నారు.

"కాంగ్రెస్ భావజాలమే నా బలం"

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తున్నానని, పార్టీ కోసం కష్టపడే నిజమైన కార్యకర్తలను కాంగ్రెస్ ఎప్పటికీ ఆదరిస్తుందని తెలిపారు. 2004 కాంగ్రెస్ పార్టీలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్సార్ నాయకత్వంలో యువజన నాయకుడిగ ప్రస్థానం ప్రారంభించి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎదిగానని ఒక దళిత నేతగా ఉన్న నాపై ఒక దళిత నాయకుడిగా ఉన్న నన్ను అగ్రవర్ణ నాయకులు కొందరు పనిగట్టుకుని నామీద బురదజల్లె ప్రయత్నం చేస్తున్నారని నాపై అసత్య విష ప్రచారం ఆపాలని సూచించారు .నిలకడలేని నాయకులు వస్తారు... పోతారు... కానీ కాంగ్రెస్ భావజాలాన్ని నమ్మిన కార్యకర్తలు ఎప్పటికీ నిలుస్తారు" అంటూ మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినాకి నవీన్ వ్యాఖ్యానించారు.

# భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పరిమి శ్రీనివాస్.


**జనసముద్రం న్యూస్ మే 14 జిల్లాస్టాపర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పరిమి శ్రీనివాస్ తిరిగి ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ కు పార్టీ పెద్దలు, క్యాడర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చర్ల, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా విజయ్ కుమార్ నాయుడు, తెల్లం. హరికృష్ణ లు ఎన్నికయ్యారు.




**జనసముద్రం న్యూస్ మే 14బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

భద్రాచలం నియోజకవర్గం లోని చర్ల మండల కాంగ్రెస్.పార్టీ అధ్యక్షులుగా విజయ్ కుమార్ నాయుడు మరియు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా తెల్లం. హరికృష్ణ లు ఎన్నికయ్యారు వీరిద్దరికీ కాంగ్రెస్ పార్టీ పెద్దలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండల పరిధిలోని జంపల్లి గ్రామానికి చెందిన బాలారి రాధా - భద్రయ్యలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకుని గురువారం రోజున గృహప్రవేశ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో లబ్ధిదారుని కొరిక మేరకు,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచనలతో,వారి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,జంపల్లి సర్పంచ్ మనోహర నాగరాజు,వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 14, 2026:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యంను కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల తహసిల్దార్లు పుష్పలత, దిలీప్ కుమార్ లతో కలిసి రాజరాజేశ్వర రైస్ మిల్ ను సందర్శించి ప్రక్రియ పరిశీలించిన అనంతరం గాయత్రి రైస్ మిల్ లో ఏర్పాటు చేసిన గోదామును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్



మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో లారీలు, హమాలీల కొరత, సమస్య లేకుండా ధాన్యం దిగుమతి త్వరగా పూర్తిచేసే విధంగా రైస్ మిల్లులు, లారీల యజమానులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని



తెలిపారు.అనంతరం లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, గోదామును దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో నిర్మించుకోవాలి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 14,2026:**



ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో నిర్మించుకోవాలని జైపూర్ మండల ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ అన్నారు, గురువారం రోజున మండలంలోని శివ్వారం గ్రామపంచాయతీని సందర్శించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలని, నర్సరీలో పెంచుతున్న మొక్కలకు రెండు సార్లు నీరు అందించాలని, పారిశుద్ధ పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని, మంచినీటి సరఫరా ను ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని, గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి స్థానిక సర్పంచ్ తాళ్లపల్లి అంజన్ గౌడ్ తో కలిసి వేసవికాలం దృష్ట్యా ఓఆర్ఎస్ పంపిణీ చేశారు, అనంతరం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 14, 2026:**



2026-27 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ లోని బేగంపేటలో గల హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలలో 1వ తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్ కులములకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు జిల్లా నివాసులై ఉండి జూన్ 1, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా మీసేవ/ మున్సిపల్ కార్పొరేషన్/ తహసిల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, జనన తేదీ, నివాస ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేసి ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని, జూన్ 1వ తేదీన డ్రా పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ కార్యాలయంలో పనివేళలలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ నుంచి కోలేటి భవానీశంకర్ సస్పెన్షన్ : పగడాల సతీష్ రెడ్డి.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి , మే 14:**



పార్టీ కార్యకలాపాలు, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరించినందుకు పినపాకకు చెందిన కోలేటి భవానీశంకర్‌ను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పినపాక మండల బీఆర్ఎస్ అడహాక్ కమిటీ ప్రకటించింది. ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో నిర్వహించిన ముఖ్య కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల అడహాక్ కమిటీ అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ మంత్రిని ప్రశంసిస్తూ ప్రెస్‌నోట్లు విడుదల చేయడం, ప్రెస్‌మీట్లు నిర్వహించడం పార్టీ వ్యతిరేక చర్యగా గుర్తించామని, ఇతర మండలాల్లోని బీఆర్ఎస్ నాయకులకు ఫోన్లు చేసి కాంగ్రెస్ పార్టీ మంత్రిని కలవాలని, సంబరాల్లో పాల్గొనాలని కోరడం కూడా తప్పుగా నిర్ధారించామని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ మంత్రిని పొగడడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్లనే భవానీశంకర్‌పై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై కోలేటి భవానీశంకర్‌కు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి భద్రయ్య, దాట్ల వాసుబాబు, పీఏసీఎస్ చైర్మన్ రవివర్మ, పోలిశెట్టి సత్తిబాబు, గుమ్మడి గాంధీ, రాయల బాబు, బత్తుల వెంకటరెడ్డి, దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, కొండేరు నాగభూషణం, ముక్కు నాసర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం,మే,15,2026



# యర్రబాలెం గ్రామంలో జరిగిన జనగణన కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మే 14;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జనగణన" కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గురువారం జరిగింది.
ఈ కార్యక్రమంలో పట్లవీడు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆర్.చంద్రకళ మేడమ్ గ్రామంలోని ఇంటింటికీ తిరిగి జనగణన వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు సహకరించి వారి యొక్క వివరాలను అందివ్వడం జరిగింది.

# ఎమ్మెల్యే అరవింద బాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన ముప్పాళ్ళ



**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 14;**
పల్నాడు జిల్లా నరసరావుపేట శాసనసభ్యులు కార్యాలయం వద్ద సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరావు మర్యాదపూర్వకంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసా రాంబాబు పలువురు సీపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థినికి అభినందనలు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మే 14;**
అఖిల భారతీయ కోలి సమాజ్ (ముదిరాజ్ సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన అనిశెట్టి సాంబశివరావు, శ్రీమతి లక్ష్మి దంపతుల కుమార్తె అనిశెట్టి స్నేహ కు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించినందుకు అఖిల భారతీయ కోలి సమాజ్ తరువాత అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూము శ్రీనివాస్ ముదిరాజ్ (పిసిసి మెంబర్ మరియు అఖిల భారతీయ కోలి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి), అరెగాల వెంకట కోటయ్య ముదిరాజ్, అరెగాల మణికంఠ ముదిరాజ్, దేవనబోయిన వెంకట్ ముదిరాజ్, గడిబోయిన నాగరాజు ముదిరాజ్, సగనబోయిన నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కొత్తపల్లి నడివీధి గంగమ్మ జాతర మహోత్సవం నకు హాజరైన తెలుగు తమ్ముళ్ల

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మేడమ్ 14:**
భూడ్స్ శ్రీనివాసులు రాజి ఆహ్వానం మేరకు, రాజంపేట టిడిపి ఇన్చార్జి చమ్మర్తి జగన్మోహన్ రాజు ఆదేశానుసారం గురువారం తెలుగు తమ్ముళ్లు నడివీధి గంగమ్మ జాతర మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా ఆ గంగమ్మ తల్లి దీవెనలు మెండుగా గ్రామ ప్రజల యందు ఉండాలని అందరిని చల్లగా చూడాలని ప్రార్థిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, బొబ్బిలి రాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ టి ఈశ్వరయ్య, కో ఇన్చార్జ్ కట్టా సుబ్బరాయుడు, శ్రీనివాసరాజు,భాస్కర్,ఐ టి డి పి ఎల్లయ్య, గొల్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు డి లక్ష్మిరెడ్డి, గంగపేరూరు గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య,



రమేష్, సాయి, యూనిట్ ఇంచార్జ్ కదిరి చంద్రపాల్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు సాలా బాద్ గ్రామసభకు చమర్తి జగన్మోహన్ రాజు రాక




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 14:**
ఈనెల 15వ తేదీ శుక్రవారం 10 గంటలకు ఒంటిమిట్ట మండలం సాలాబాద్ గ్రామ సభకు రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు హాజరుకానున్నట్లు ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి ఆలూరి వెంకటసుబ్బయ్య క్లస్టర్ ఇంచార్జి తుమ్మలకుంట ఈశ్వరయ్య ఒక ప్రకటన లో తెలిపారు. ఈ గ్రామ సభకు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, ఇన్చార్జీలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు

# శ్రీ సిటీ టీవీఎస్ కంపెనీ బస్సు బోల్తా ఐదుగురికి గాయాలు

**నెల్లూరు, మే 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
శ్రీ సిటీ లోని టీవీఎస్ కంపెనీ బస్సు గురువారం మధ్యాహ్నం కార్మికులతో దొరవారి సత్రం ప్రారంభ పాయింట్ నుండి బయలుదేరి వెళుతూ తడ పరిధిలోని బోడి లింగాలపాడు జాతీయ రహదారిపై డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న ఐదుగురు కంపెనీ కార్మికులు గాయాలకు గురయ్యారు. తక్షణం స్పందించిన తడ పోలీసు సిబ్బంది క్షతగాత్రులను సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్యం అందించారు. కార్మికులకు ఎటువంటి ప్రాణాపాయ పరిస్థితి లేదని సులూరుపేట సిఐ మురళీకృష్ణ తెలియజేశారు. రోడ్డు ప్రక్కనే ఉన్న కల్వర్టును



బస్సు ఢీకొనడంతో బోల్తా పడిన సంఘటన జరిగిందని సీఐ వెల్లడించారు. కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలు పరిశీలించనున్నారు.

# శ్రీవారికి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళాలు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరూ భక్తులు గురువారం రూ.2,00,116 /- దేవరపల్లికి చెందిన కొల్లూరి రోహిత కుమార్ రూ.1,00,116/- మరొక దంపతులు హైదరాబాదుకి చెందిన బి వాసుదేవరా కుటుంబ సభ్యులు రూ.1,00,000/-విరాళాన్ని ద్వారా ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపర్నెంట్ ఐ వి రామారావు దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# ఘనంగా కుక్కమూడి యోహాను తనయుడు అజయ్ కుమార్ వెడ్స్ మౌనిక వివాహ వేడుకలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 14;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణమండపం నందు క్రైస్ట్ పల్నాడు పాస్టర్ ఫెలోషిప్ మాచర్ల నియోజకవర్గ సెక్రటరీ మరియు మాచర్ల ,బోధలవీడు హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ పాస్టర్ కుక్కమూడి యోహాను ఏసమ్మల కుమారుడు అజయ్ కుమార్ వెడ్స్ మౌనిక వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.
ఈ వివాహాన్ని వెల్దుర్తి ఏ ఈ ఎల్ సి పాస్టర్ రెవరెండ్ మాచర్ల జీవరత్నం వివాహాన్ని జరిపించారు. ఈ వివాహ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎనుముల కేశవరెడ్డి, టిడిపి నాయకులు జగడాల శ్రీను, పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ



మెంబర్ దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్,దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, ఎమ్మార్పీఎస్ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి గేరా చిన్న మల్లయ్య, ఎమ్మార్పీఎస్ వెల్దుర్తి మండల అధ్యక్షులు ఆదిరాల జక్రయ్య నాయకులు పాల్గొని అక్షింతలు వేసి
వధూవరులను ఆశీర్వదించి
వారికి వివాహా శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ వీరిద్దరి దాంపత్య జీవితం నిండా నూరేళ్ళు సుఖసంతోషాలతో సాగాలని కోరారు. ఈ వివాహ వేడుకల్లో పాస్టర్ రెవరెండ్ డాకూరి ప్రభుదాస్, వివిధ క్రైస్తవ సంఘాల పాస్టర్స్ వివిధ సంఘాల క్రైస్తవ విశ్వాసులు, ప్రజలు బంధువులు, ఆత్మీయులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వచ్చిన వారందరికీ భోజనపు విందు ఏర్పాటు చేశారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం

**- అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి**
**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**
**- ముఖ్యమంత్రి రాక మత్స్యకారులకు పండుగ రోజు : ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి**
**- అధికారులు సమన్వయంతో పనిచేసి సీఎం సభను విజయవంతం చేయాలని పిలుపు**

**నెల్లూరు, మే 14, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి తుమ్మలపెంట పర్యటనకు ఎక్కడా లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.
గురువారం ఉదయం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో ఈనెల 19న సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం నగదును జమ చేస్తారని చెప్పారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.
తుమ్మలపెంట వద్ద హెలీప్యాడ్, బహిరంగ సభ, పార్కింగ్, సీఎం కాన్వాయ్ రాకపోకలు, బందోబస్తు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం, మొదలైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని



ఆదేశించారు. సీఎం బహిరంగ సభ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగానిర్వహించాలనికలెక్టర్ ఆదేశించారు.
కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా ముఖ్యమంత్రి కావలి నియోజకవర్గానికి విచ్చేస్తున్నారని, ఇది తమ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సముద్రంలో సాహసోపేతంగా ప్రాణాలను పణంగా పెట్టి మత్స్యకారులు మత్స్య సంపద సేకరించి జీవనం గడుపుతారని, అటువంటి మత్స్యకారులకు ప్రభుత్వం అండగా తోడుగా ఉంటుందని భరోసా కల్పించేందుకే స్వయంగా ముఖ్యమంత్రి తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసి మత్స్యకార సేవలో కార్యక్రమంలో పాల్గొంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రాక కోసం ఈ ప్రాంత మత్స్యకారులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, సీఎం రాక వాళ్లకు ఒక పండగ రోజుగా భావిస్తూ సీఎం పర్యటన ఏర్పాట్లలో వారు కూడా భాగస్వాములు అవుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు.
జిల్లా యంత్రాంగం అందరూ సీఎం పర్యటనను విజయవంతం చేసి జిల్లా కలెక్టర్ కు, తనకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, మత్స్యకారులను ప్రేమతో సీఎం సభకు ఆహ్వానించి, అంతే ప్రేమతో వారిని తిరిగి పంపే వరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండాఅధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఏఎస్పీ సౌజన్య, ఫిషరీస్ జెడి డాక్టర్ శాంతి, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు ఎలీషా, పావని, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, డిపిఓ వసుమతి, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘవేంద్రన్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

**తుమ్మలపెంట గ్రామస్తుల ఆనందం**
మత్స్యకార సేవలో పథకం ప్రారంభోత్సవానికి తమ గ్రామానికి ముఖ్యమంత్రి స్వయంగా రావడం పట్ల తుమ్మలపెంట గ్రామం మత్యకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
తుమ్మలపెంట గ్రామానికి 1987 లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత శ్రీ నందమూరి తారక రామారావు గారు విచ్చేసి దళారీ వ్యవస్థ నిర్మూలించేందుకు సంఘటిత మత్స్య అభివృద్ధి పథకం ప్రారంభించారని ఎన్ డి సి సి బ్యాంకు మాజీ వైస్ చైర్మన్, స్థానిక నేత పాలడుగు రంగారావు గుర్తు చేశారు. అప్పట్లో రామారావు గారు తమ గ్రామంలో పక్కా ఇళ్లు 200మందికి కట్టించారని, సబ్సిడీపై వలలు, బోట్లు అందించారని చెప్పారు. 2004 సునామీ సమయంలో నారా చంద్రబాబు నాయుడు గారు తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసి బాధితులను పరామర్శించి సహాయ సహకారాలు అందించారని, మళ్లీ ఇప్పుడు తమ గ్రామానికి సీఎం రావడం చాలా సంతోషంగా ఉందని మత్స్యకారులు చెబుతున్నారు.

# ప్రధానిపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోండి.. లేదంటే ఉద్యమం తప్పదు.
## మాజీ మంత్రి పేర్ని నానికి యువమోర్చా హెచ్చరిక.. క్షమాపణకు డిమాండ్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన విమర్శలు ప్రస్తుతం రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ద్వారకాతిరుమల మండల యువమోర్చా అధ్యక్షుడు రాయపాటి రాజు గర్జించారు. ప్రధానిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన జ్వాలలు మిన్నంటుతాయని ఆయన హెచ్చరించారు.
గురువారం ద్వారకాతిరుమలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాయపాటి రాజు మాట్లాడుతూ.. భారత కీర్తి పతాకాన్ని ప్రపంచ యవనికపై సగర్వంగా ఎగురవేస్తున్న మహోన్నత నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తూ, అంతర్జాతీయ



స్థాయిలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన నాయకుడిపై, కనీస అవగాహన లేకుండా విమర్శలు చేయడం పేర్ని నాని అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు.
కేవలం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ప్రధాని స్థాయిని తగ్గించేలా వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని రాయపాటి రాజు ఆరోపించారు. "దేశాభివృద్ధిని చూసి ఓర్వలేకనే విపక్ష నేతలు ఇటువంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు. ప్రధాని గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటం ప్రజాస్వామ్యానికే విఘాతం" అని ఆయన స్పష్టం చేశారు.పేర్ని నాని తన వ్యాఖ్యలపై వెంటనే దేశ ప్రజలకు, ప్రధాని మోడీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని రాయపాటి రాజు డిమాండ్ చేశారు. ఒకవేళ మొండిగా వ్యవహరిస్తే, భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ర్యాలీలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇకనైనా విమర్శలు చేసే ముందు స్థాయిని తెలుసుకుని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని ఆయన అన్నారు.

# కడప అల్మాస్‌పేటలో శాంతి భద్రతలను దెబ్బతీయాలనే వైసీపీ కుట్ర చేస్తుంది : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 14**
అల్మాస్‌పేట అల్లర్ల వెనుక వైసీపీ నేతల ప్రేరేపణ ఉందనేది స్పష్టంగా కనిపిస్తోంది.. మాజీ మంత్రి అంజాద్ బాషా వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారాహిత్యమైనవి. అని మంత్రి మండిపల్లి పేర్కొన్నారు
మత సామరస్యానికి భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం ఉపేక్షించదు అని మంత్రి మండిపడ్డారు .నిజాలు బయటపెట్టిన మీడియాపై విషం చిమ్మడం వైసీపీ నైజం.
వైసీపీ నేతలు అల్లర్లు సృష్టించడమే విధిగా



పనిచేస్తున్నారు.. అల్మాస్‌పేట జంక్షన్ పేరు మార్పు విషయంలో వర్గపోరు తగదు.
శాంతియుతంగా ఉన్న కడపను ఘర్షణలకు కేంద్రంగా మార్చాలనే కుట్ర జరుగుతోంది..
చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి కొనసాగుతోంది.
చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవు. అని ఆయన హెచ్చరించారు వైసీపీకి రాజకీయ భవిష్యత్తు కనిపించక అల్లర్ల రాజకీయాలు చేస్తోంది.
రాష్ట్ర ప్రజలు వైసీపీ కుట్ర రాజకీయాలను గమనిస్తున్నారు అని తెలియజేశారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం రాజీ పడదు అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు

# ఓ వివాహ కార్యక్రమం లో స్నేహితులతో కలిసి పాల్గొన్న రామకృష్ణ



**జనసముద్రంన్యూస్, మే 14;**
గురువారం జరిగిన ఓ వివాహ కార్యక్రమం లో బాలాజీనగర్ కి చెందిన మెఘావత్ రామకృష్ణ తన స్నేహితులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మత్స్యకారులకు ప్రభుత్వం అండ :-ఎంపీ వేమిరెడ్డి

**-ఈనెల 19న జిల్లాకు రానున్న సీఎం.**
**-సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,**
**- ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి**



**నెల్లూరు, మే 14, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్యకారులకు ఆర్థికంగా భరోసా కల్పించేలా చేయూత నిస్తోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు.. ఈనెల 19న జిల్లాలోని కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమం కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారన్నారు... ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం నగదును జమ చేస్తారన్నారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో తుమ్మలపెంటలో హెలీప్యాడ్, బహిరంగ సభ, పార్కింగ్, తదితర ఏర్పాట్లను బుధవారం కావలి శాసనసభ్యులు దుగుమాటి వెంకటకృష్ణారెడ్డి తో కలిసి పరిశీలించారు... ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు..ముఖ్యమంత్రి సభకు అధిక సంఖ్యలో మత్యకారులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండడంతో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు..

# మండలంలో నీటి సమస్యను తీర్చమని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి




**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మే 14;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న తాగు నీటి సమస్యను తీర్చమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొన్ని తండాలలో ప్రజల నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని, అక్కడ నీటి సమస్య ఉందని ఆ సమస్యను పరిష్కరించాలని శివారెడ్డి ఎమ్మెల్యే కు సూచించారు. ఈ వేసవి కాలంలో నీటి సమస్య ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా అయినా సరే నీటిని సరఫరా చేయాలని కోరారు. కొన్ని గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి ప్రస్తుతం ఉన్న బోర్లలో సక్రమంగా నీరు రావడంలేదని ఆయా ప్రాంతాలను గుర్తించి నీటిని సరఫరా చేస్తే బాగుంటుందని అన్నారు.

# మహానాడు సభను జయప్రదం చేయండి..
## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి. బి. చెంచు రామయ్య.

**నెల్లూరు, మే 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
మహా నాడు,మినీ మహా నాడుసభ ను జయప్రదం చేయండి అని రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి. బి చెంచు రామయ్య పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన క్యాంప్ కార్యాలయం లో విలేకర్ల సమావేశం లో మాట్లాడు తు ఈ నెలలో కోవూరు నియోజకవర్గం నందు జరిగే మహానాడు కార్యక్రమం ను మరియు 19 న జరిగే నియోజకవర్గం మినీ మహానాడు కార్యక్రమం నుగూడూరు. చిల్లకూరు. కోట. వాకాడు. చిట్టమూరు మండలపార్టీ నాయకుల జయప్రదం చేయూలని క్యాంప్ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శీలం కిరణ్ కుమార్, పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిల్లు చెంచురామయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి అబ్దుల్ రహీమ్, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఇశ్రాయల్ కుమార్,క్లస్టర్ ఇంచార్జ్ నరసింహులు, వేముల సునీల్,నాయకులు శ్రీనివాసులు రెడ్డి, శివకుమార్, యువత పార్వతయ్య తదితరులు పాల్గొన్నారు..

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం



**నెల్లూరు, మే 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చిదెళ్ళ కిషన్ ఆధ్వర్యంలో నగర కార్పొరేషన్ అధ్యక్షులు సుంకర సందీప్ (దీపు), నగర నియోజకవర్గ అధ్యక్షులు యస్థాని , జిల్లా నాయకులు రోషన్ (నానీ)గుడి శివ తదితరుల నాయకత్వంలో వినూత్నంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.
కర్నూలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నగర అధ్యక్షుడు బాలు పై కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులకు నిరసనగా, సుమారు 100 మంది యువత నల్ల రిబ్బన్లు ధరించి ఆందోళన చేపట్టారు.
కూటమి అక్రమ కేసులకు భయపడమని ఈ సందర్భంగా వారు తెలియచేసారు..
నగర ఇంచార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సూచనలతో యువజన విభాగం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించామని వారు ఈ సందర్భంగా తెలియచేసారు

# క్యాన్సర్ బాధితునికి అండగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
## -రూ. 5.09 లక్షల ఎల్.ఓ.సి అందజేత



**నెల్లూరు, మే 14 , జనసముద్రం జిల్లా ప్రతినిధి**
తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా నిలవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిరూపించారు. దగదర్తి మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన వింజం సుబ్బానాయుడు అనే వ్యక్తి గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.
ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఆశ్రయించారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎంపీ , ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా రూ. 5,09,000/- (ఐదు లక్షల తొమ్మిది వేల రూపాయల) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ఎల్ ఓ సి ను మంజూరు చేయించారు.ఈ సహాయ పత్రాన్ని బాధితుడికి అందజేస్తూ, మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి బాధితుడు సుబ్బానాయుడు , వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ట్రై సైకిల్స్ ను పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటయ్య

**పుల్లలచెరువు జనసముద్రం న్యూస్ మే 14**
మండల కేంద్రమైన పుల్లలచెరువులోని ఎంపీడీవో కార్యాలయంలో ట్రై సైకిల్స్ ను మండల పరిషత్ అధ్యక్షులు కందుల వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం సరాపర చేసిన ట్రై సైకిల్స్ ను ఎంపీపీ వెంకటయ్య, ఎంపీడీవో మరియ దాస్ చేతులు మీదుగా పంపిణీ చేసి, జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మరియ దాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో ప్రతిరోజు ఇంటింటి చెత్త 2 బీన్స్ లలో తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరణ చేయాలని ఆయన



తెలియజేశారు.
మండలంలో162 డస్ట్ బిన్లు, ట్రై సైకిళ్లు 27 పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల వెంకటయ్య, ఎంపీడీవో



మరియదాస్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు, నాయకులు బివి సుబ్బారెడ్డి, పయ్యావుల ప్రసాద్, గజ్జవల్లి భాస్కరరావు, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు

# అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తాం..!

**- గంజాయి, రౌడీ మూకలపై కఠిన చర్యలు..**
**- అవసరమైతే పి.డి. యాక్టు ప్రయోగం : జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు..**
**- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల వారీగా పోలీసుల ప్రత్యేక నిఘా..**
**- గంజాయి నిందితులపై హిస్టరీ షీట్లు ప్రారంభించాలని ఆదేశం..**
**- సీసీ కెమెరాలు, ఈ-సాక్ష్య యాప్‌తో నేరాల నియంత్రణ..**
**- మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి..**
**- హత్య, పోక్సో, అత్యాచార కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు..**

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 14:**
అన్నమయ్య జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులు, గంజాయి ముఠాలు, రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే పి.డి. యాక్టు ప్రయోగించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గురువారం మదనపల్లిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎస్పీ గారు జిల్లాలోని వివిధ కేసుల పురోగతిని సమీక్షిస్తూ పోలీసు అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాలు, వార్డుల స్థాయిలో పోలీసు పర్యటనలు పెంచాలని సూచించిన ఎస్పీ, గతంలో గొడవలకు పాల్పడిన వారు, శాంతిభద్రతలకు భంగం కలిగించే



అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. హిస్టరీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు.
జిల్లాలో గంజాయి విక్రయాలు, రవాణాపై రాజీలేని పోరాటం చేయాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులపై కొత్తగా హిస్టరీ షీట్లు ప్రారంభించాలని సూచించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.
నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని పేర్కొన్న ఎస్పీ, వ్యాపార వర్గాలు, అపార్టుమెంట్ వాసులతో సమన్వయం చేసుకుని ప్రధాన కూడళ్లలో కెమెరాలు ఏర్పాటు చేయించాలని సూచించారు.
దర్యాప్తులో పారదర్శకత కోసం ఈ-సాక్ష్య యాప్ వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగించి బాధితులను త్వరగా గుర్తించే చర్యలు తీసుకోవాలని సూచించారు.
మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణకు



అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ స్పష్టం చేశారు. దత్తత కానిస్టేబుళ్లు, మహిళా సంరక్షణ పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. అలాగే మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, డ్రంకన్ డ్రైవ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
హత్య, అత్యాచారం, పోక్సో, ఎస్సీ/ఎస్టీ వేధింపుల కేసుల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించిన ఎస్పీ, నిందితులకు శిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలు సేకరించాలని ఇన్వెస్టిగేషన్ అధికారులకు సూచించారు. ఎఫ్ఎస్ఎల్, డీఎన్ఏ నివేదికలను త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి గారు, రాయచోటి డీఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్ గారు, మదనపల్లి డీఎస్పీ శ్రీమతి బి. పావని గారు, జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# మత్తు బాబులకు 'బ్రేక్'.. రంగంలోకి 'బయో-చెక్' అత్యాధునిక కిట్లు!

**- జిల్లా కలెక్టర్, డీజీపీ కార్యాలయాల నుంచి 700 డ్రగ్ డిటెక్షన్ కిట్లు అందజేత..**
**- నిమిషాల వ్యవధిలోనే గంజాయి వినియోగాన్ని నిర్ధారించే శాస్త్రీయ పరీక్ష..**
**- కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ గారికి ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి కృతజ్ఞతలు.**

**జనసముద్రం న్యూస్, మదనపల్లి మే 14:**
అన్నమయ్య జిల్లాను గంజాయి, మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే సంకల్పంతో పోలీసు శాఖ మరో ముందడుగు వేసింది. జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ గారి ప్రత్యేక చొరవతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి 500 కిట్లు, డీజీపీ కార్యాలయం నుంచి మరో 200 కిట్లు కలిపి మొత్తం 700 'బయో-చెక్ రాపిడ్ డ్రగ్ స్క్రీనింగ్ టెస్ట్ కిట్లు' పోలీసు శాఖకు అందాయి. ఈ అత్యాధునిక కిట్లను జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు గురువారం మదనపల్లిలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోపోలీసు అధికారులకు అందజేశారు.
**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..**
మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులకు వెన్నుదన్నుగా నిలిచిన జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో గంజాయి సేవించిన వారిని గుర్తించడం సవాలుగా ఉండేదని, అయితే ఈ 'బయో-చెక్' కిట్ల ద్వారా యూరిన్ (మూత్ర) నమూనాలను సేకరించి కేవలం 2 నుండి



5నిమిషాల వ్యవధిలోనే ఫలితాలను తెలుసుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని ఈ కిటు ప్రాథమి కంగా,శాస్త్రీయంగానిర్ధారిస్తాయనిపేర్కొన్నారు.
కిట్ల పనితీరు - ఫలితాల నిర్ధారణ:
ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి హాజరైన ఫార్మసీ మెడికల్ ఆఫీసర్ వి. వేమారెడ్డి గారు కిట్ల వినియోగంపై అధికారులకు అవగాహన కల్పించారు.
**టెస్ట్ విధానం:**
కిట్ లోని యూరిన్ శాంపిల్ వేసిన తర్వాత రెండు లైన్లు (C Line G T Line) కనిపిస్తే రిజల్ట్ నెగిటివ్ అని, కేవలం ఒకే లైన్ (C Line) కనిపిస్తే పాజిటివ్ అని నిర్ధారిస్తారు.
**వినియోగం:**
వీటిని జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లలో, ఈగల్ సెల్స్ తనిఖీల్లో,




విద్యాసంస్థలు మరియు డీ-అడిక్షన్ క్యాంపులలో విస్తృతంగా ఉపయోగించనున్నారు.
**ప్రజలకు విజ్ఞప్తి:**
జిల్లాలో జరుగుతున్న "డ్రగ్స్ వద్దు బ్రో" వంటి అవగాహన కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు. గంజాయి విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై డయల్ 100/112 లేదా ఈగల్ సెల్ 1972 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వారిపై, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి , రాయచోటి డిఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్ , మదనపల్లి డిఎస్పీ శ్రీమతి బి. పావని , పలువురు సీఐలు, ఎస్ఐలు, ఈగల్ టీమ్ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డోర్ డెలివరీ తప్పనిసరి

**- మూడు రోజుల్లో గ్యాస్ సరఫరా పూర్తి చేయాలని ఆదేశం**
**- ఈ-కేవైసీ ప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ తహసీల్దార్**

**పుల్లలచెరువు, మే 14 జన సముద్రం న్యూస్. :**
పుల్లలచెరువు భారత్ గ్యాస్ ఏజెన్సీపై వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో యర్రగొండపాలెం ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్ చంద్రశేఖర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఏజెన్సీ వద్దకు చేరుకున్న ఆయన అక్కడ ఉన్న గ్యాస్ వినియోగదారులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. గ్యాస్ బుక్ చేసిన తర్వాత కూడా సకాలంలో సిలిండర్లు అందడం లేదని, చాలామంది వినియోగదారులు స్వయంగా ఏజెన్సీకి వచ్చి సిలిండర్లు తీసుకెళ్లాల్సి



వస్తోందని పలువురు అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ మేనేజర్ శ్రీనివాసరావును పిలిచి వినియోగదారులకు తప్పనిసరిగా డోర్ డెలివరీ సేవలు అందించాలని స్పష్టం చేశారు. గ్యాస్ కోసం ప్రజలు ఏజెన్సీ వద్దకు రావాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. గ్యాస్ బుక్ చేసిన మూడు రోజుల్లోపు వినియోగదారుల ఇళ్లకు సిలిండర్లు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాధ్యమైనంత వరకు రెండు రోజుల్లోనే డెలివరీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. వినియోగదారుల నుంచి ఇకపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని పేర్కొన్నారు. అనంతరం పుల్లలచెరువు చౌక ధరల దుకాణాలను పరిశీలించిన డిప్యూటీ తహసీల్దార్ పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డు కుటుంబ సభ్యుల ఈ-కేవైసీ ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి కుటుంబ సభ్యుడి ఈ-కేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలని డీలర్లకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అందరికీ చేరేందుకు ఈ-కేవైసీ ప్రక్రియను నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. ఈ తనిఖీల సందర్భంగా స్థానిక అధికారులు, సిబ్బంది, గ్యాస్ వినియోగదారులు పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి- అన్నమయ్య జిల్లా కలెక్టర్




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 14:**
జిల్లాలో విద్యాభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు లక్ష్యంగా పనిచేయాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లోపాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, సమగ్ర శిక్షా , స్కిల్ డెవలప్మెంట్ మరియు అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రం లోఈ విద్యా సంవత్సరానికి గాను "బడి పిలుస్తోంది" కార్యక్రమానికి సంబంధించి ప్రస్తుతం విద్యార్థుల నమోదు పరంగా జిల్లా ఆరో స్థానంలో ఉన్నదని ,రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన స్థానాల్లో నిలవడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. రాయచోటి, పీలేరు, మదనపల్లి, వాయల్పాడు, గాలివీడు, పుంగనూరు తదితర ఆరు మండలాల్లో నమోదు ప్రక్రియ చాలా తక్కువగా ఉందని సంబంధిత మండలాల అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.

జిల్లాలోని 89 మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 కంటే తక్కువగా ఉన్న నేపథ్యంలో, ఆయా పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు ఇంకా మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పదో తరగతి ఫలితాల విశ్లేషణలో సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు గుర్తించి, వారికి ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించి అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం మొదటి నుంచే సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

జి ఎఫ్ ఎల్ ఎన్ (Guaranteed Foundational Literacy and Numeracy) కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రాథమిక చదువు, లెక్కల సామర్థ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మార్చిలో నిర్వహించిన ఎండ్‌లైన్ పరీక్షల్లో 898 పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాయని, వచ్చే ఏడాదికి కనీసం 75 శాతం పాఠశాలలు ఈ స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. మన బడి మన భవిష్యత్తు పనులను ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం మరియు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు నిర్వహించాలని సూచించారు.

ఇంటర్మీడియట్ ఫలితాల శాతం పెంచేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు శిక్షణ పొంది ఉద్యోగాలు పొందిన వారి పూర్తి వివరాల నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఐఈఓ రవి, డిఈవో సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష ఏపీసీ శ్రీమతి అనురాధ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటిని వృధా చేయకండి తగు మొతం లో వాడుకోండి

## పంచాయతీ ప్రత్యేక అధికారి త్రిశూలపాణి

**మొగల్తూరు మే 14 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



మొగల్తూరు గ్రామంలో త్రాగునీటి సమస్య జటిలంగా ఉందని మొగల్తూరు గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి అన్నారు. గురువారం స్థానిక స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.

మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి చెరువులు వేసవి తాపానికి ఇంకిపోవడంతో ప్రస్తుతం త్రాగునీటి సమస్య జటిలంగా ఉందని సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తగిన సూచనలు అంద జేశారని ఆయన తెలిపారు. మొగల్తూరు గ్రామ ప్రజలు సోమవారం నుండి త్రాగునీరు రోజు విడిచి రోజు సరఫరా చేయ బడుతుందని దానికి గ్రామ ప్రజలు సంపూర్ణ సహకారం నిర్వహణ సిబ్బందికి అందించాలని కోరారు. ప్రజలు త్రాగునీరును రెండు నెలల పాటు పొదుపుగా వాడుకోవాలని త్రాగునీరు వృధా చేయరాదని ఆయన సూచించారు.

మొగల్తూరు గ్రామ ప్రజలు త్రాగునీటి సరఫరా విజయవంతముగా ముందుకు సాగేందుకు గ్రామానికి చెందిన కూటమి నాయకులు ప్రజలు సంపూర్ణ సహకారం తమకు అందజేయాలని ఆయన కోరారు. మొగల్తూరు గ్రామంలో త్రాగునీటి సరఫరా చేసే సమయంలో మోటార్లు వాడరాదని మోటర్లు వాడుతున్నారని సమాచారం ఏమైనా ఉన్నట్లయితే వెంటనే గ్రామపంచాయతీ నిర్వహణ సిబ్బందికి తెలియ జేసినట్లయితే వాటిపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. త్రాగునీరు సరఫరా చేసే సమయంలో విద్యుత్ సరఫరా ప్రాంతాలవారీగా నిలుపుదల చేయడం జరుగుతుందని వారి ద్వారా ప్రజలకు త్రాగునీరు పుష్కలంగా అందుతుందని ఆయన అభిప్రాయం చేశారు.

ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో మేడిది నవీన్ కిరణ్, మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బొండాడ పరమానందరావు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ఏసీబీ వలకు చిక్కిన ఎస్సై కానిస్టేబుల్



- **ప్రేమ పెళ్లి చేసుకోవాలంటే లంచం ఇవ్వాలంట**
- **తాడేపల్లిగూడెం ఎస్సై వింత ప్రతిపాదన**
- **కానిస్టేబుల్ ద్వారా రాయబారం**

**తాడేపల్లిగూడెం మే 14 జన సముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణ ఎస్సై నాగరాజుపై ఏసీబీ అధికారుల మెరుపు దాడులు తీవ్ర ఉద్రిక్తతకు దారితీసాయి

కానిస్టేబుల్ ద్వారా ఎస్సై నాగరాజు రూ.70 వేల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు ప్రేమించి పెళ్లి చేసుకోవాలని వెళ్లిన మేజర్ ప్రేమికుల కేసులో ఎస్సై లంచం డిమాండ్ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అబ్బాయి తరపు కుటుంబ సభ్యుల నుంచి ఎస్సై నాగరాజు రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితుడి తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఏసీబీ ఇచ్చిన ట్రాప్ మనీతో టౌన్ పోలీస్ స్టేషన్‌లో వలపన్ని ఆపరేషన్ చేపట్టిన ఏసీబీ అధికారులు

డబ్బులు నాకు కాదు కానిస్టేబుల్‌కు ఇవ్వండి అంటూ ఎస్సై నాగరాజు సూచించినట్లు సమాచారం

రూ.70 వేల నగదు అందుకుంటుండగా

కానిస్టేబుల్‌తో పాటు ఎస్సై నాగరాజును అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు

ప్రస్తుతం తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ ఏసీబీ ఆధీనంలో విచారణ

ఈ వ్యవహారంలో మరికొందరు పోలీసుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

తప్పుడు కేసులు బనాయించి లక్షల్లో వసూళ్లు చేస్తున్నడంటూ నాగరాజుపై స్థానికుల ఆరోపణలు

ఓ కానిస్టేబుళ్లతో ప్రత్యేక సెటప్ పెట్టుకుని సెటిల్మెంట్లుచేస్తున్నాడన్నవిమర్శలువెల్లువెత్తుతున్నాయి .నాగరాజు అక్రమ ఆస్తులపై కూడా ఏసీబీ దృష్టి సారించినట్లు సమాచారం

కోట్లలో ఆస్తులు కూడబెట్టాడు అంటూ స్థానికంగా తీవ్ర చర్చ వరుసగా వెలుగుచూస్తున్న అవినీతి కేసులతో తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ హాట్‌టాపిక్ గా మారింది. రెండు నెలల క్రితం తణుకు పోలీస్ స్టేషన్ రైటర్ కూడా ఏసీబీకి చిక్కిన ఘటన ఇటీవల తాడేపల్లిగూడెం మున్సిపల్ సర్వేయర్ రౌతు రామకృష్ణ ఏసీబీ అరెస్ట్ కూడా కలకలం తాడేపల్లిగూడెంలో అవినీతి అధికారులు పెరిగిపోయారు

అంటూ ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.


ఎస్సై నాగరాజు ఆస్తులపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ప్రజాసంఘాల డిమాండ్ చేస్తున్నాయి.

ఏసీబీ దాడులతో తాడేపల్లిగూడెం పోలీస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఆంధ్రప్రదేశ్లో అన్ని పోలీస్ స్టేషన్లో ఇదే లంచాల ద్వారని కొనసాగుతుందని భార్య భర్తల కేసుల్లో సైతం పది నుంచి 50 వేల వరకు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంతో ఆంధ్రప్రదేశ్లో అన్ని పోలీస్ స్టేషన్లో ఏసీబీ దాడులు ముమ్మరం చేసే అవకాశం ఉందని అధికారులు ప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ షాక్ ప్రమాదంలో మృతి చెందిన

## యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

**మొగల్తూరు మే 14 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



మొగల్తూరు మండలం కేపీ పాలెంకు చెందిన యువకుడు రామ తులసిరావు (అప్పారావు కుమారుడు) విద్యుత్ షాక్ ప్రమాదంలో అకాల మరణం చెందడం అత్యంత విషాదకరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో మృతుడి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ క్లిష్ట సమయంలో తాను మరియు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. యువకుడి అకాల మృతి స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపిందని పేర్కొంటూ, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే నాయకర్ ఆకాంక్షించారు.

# ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ

## శిక్షణలో పాల్గొన్న ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి




**ఏలూరు జిల్లా,జనసముద్రం న్యూస్ ఏలూరు, మే, 14 :**
కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మరియు ఈసీఐ నెట్ పై చీఫ్ ఎలక్షన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని కార్యకలాపాల కోసం భారత ఎన్నికల సంఘం (ఈ. సి.ఐ) త్వరలో సింగిల్-పాయింట్ యాప్ ను ప్రారంభించనుంది. 'ఈ సి ఐ నెట్' పేరుతో తీసుకురానున్న డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా 40 మొబైల్ అండ్ వెబ్ అప్లికేషన్‌లను ఒకే చోట అందిస్తుంది. ఈసీఐ నెట్ ద్వారా అందించే సేవల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు తెలియజేసారు.

ఏలూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. వెట్రిసెల్వి, డిఆర్ఓ.దేవకీదేవి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెల్లు లక్ష్మీకళ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న

## డాక్టర్ మండిపల్లి ప్రసాద్ రెడ్డి




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 14**
లక్కిరెడ్డిపల్లి గద్దగుండ్ల రాచపల్లి కి చెందిన చెల్లు గంగరాజు(పోలీస్) భార్య చెల్లు లక్ష్మీకళ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళు లర్పించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్, గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకటరామరాజు, కావలి ఆంజనేయులు , బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్,దిన్నెపాడు రవిరాజు, భాస్కర్,కిరణ్,తదితరులు ఉన్నారు

# ప్రాథమిక కేంద్రం ఆకస్మిక తనిఖీ




**మొగల్తూరు మే 14 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు గ్రామంలో శ్రీ పెనుమత్స రంగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పశ్చిమగోదావరి జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి యాతం నాగబాబు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందినీ డెంగ్యూ, మలేరియా దోమల నివారణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో డెంగ్యూ మలేరియా దోమల నివారణకు చేపడుతున్న ల్యాబ్ పరీక్షల విధానముపై ఆయన హెల్త్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకునే, కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను స్వయంగా పరిశీలించి డాక్టర్లు కందుల పాటీ లక్ష్మీపార్వతి, డాక్టర్ హెన్నా, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తీరుపట్ల సంతృప్తికరం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు వాహన శ్రేణి కుదింపు

- **ప్రధాని మోదీ పిలుపుతో కాన్వాయ్ తగ్గించుకున్న ముఖ్యమంత్రి.**
- **నెల్లూరు జిల్లా మంత్రులకు, కార్పొరేషన్ చైర్మన్ లకు ఆదేశాలు.**




**నెల్లూరు, మే 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వాహన శ్రేణిని కుదించుకున్నారు. మొత్తం 12 వాహనాల కాన్వాయ్‌ను 4 వాహనాలకు తగ్గించుకున్నారు. ఇవాల్టి నుంచే ఈ వాహన శ్రేణి కుదింపును అమల్లోకి తీసుకురావాలని సీఎం సూచనలు జారీ చేశారు.

ఈ మేరకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశానికి కేవలం నాలుగు వాహనాల కాన్వాయ్‌తోనే సీఎం చేరుకున్నారు. ఇక నుంచి ఈ నాలుగు వాహన కాన్వాయ్ శ్రేణితోనే ప్రయాణించాలని సీఎం నిర్ణయించారు. అటు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ మేరకు వాహన శ్రేణిని తగ్గించుకుని ఇంధనాన్ని ఆదా చేయాలని సీఎం సూచించారు. ఈ మేరకు మంత్రులు నెల్లూరు జిల్లాలో ఉన్న మంత్రులకు కూడా, వివిధ రకాల కార్పొరేషన్ చైర్మన్ లకు కూడా ఆదేశాలు అందాయి

అంతే కూడా తమ కాన్వాయ్‌లోని వాహనాలను తగ్గించుకున్నారు. జరగబోయే మహానాడులో లక్షలాది మంది వచ్చే వాహనాలను నాయకుల వెంబడి వచ్చే వాహనాలను ఎలా కంట్రోల్ చేస్తారు సీఎంప ప్రశ్నించుకోవాల్సిన అవసరం వచ్చింది.

# నాణ్యతతో నిర్మించండీ...: కమిషనర్



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 15**
ఎమ్మిగనూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రెయిన్ను మున్సిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి గురువారం సాయంత్రం పనులు చేస్తుండగా నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు..

డ్రైనేజీ నిర్మాణం వేగవంతంగా మరియు నాణ్యతతో నిర్మించాలని గుత్తేదారులను కమిషనర్ ఎన్ గంగిరెడ్డి ఆదేశించడం జరిగింది. డ్రైనేజీ నిర్మాణంలో ఎటువంటి నిర్లక్ష్యము వహించకూడదు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మునిసిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి, డీఈఈ రాజు నాయక్, ఏ ఈ ప్రతాప్




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram